శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
SRI TV
ఆదివారం, 05 మార్చి 2023






# జనసేనతో నా ప్రయాణం ...

**"జనసేనతో నా ప్రయాణం" ప్రధాన ధ్యేయం ఏమిటంటే ఎంతో కాలంగా శ్రమిస్తున్న జనసైనికులు, వీరమహిళలు, నాయకులు, టెక్నికల్ టీం, ఎన్నారై టీమ్స్, జనసేనతో వారి వారి ప్రయాణాలు, జనసేనుడితో అనుబంధం, సమాజం పట్ల వారి ఆలోచనలు, జనసేనని నిలబెట్టేందుకు వారి కృషి, జనసేనకి వారి తోడ్పాటు వారి మాటల్లో వివరించే చక్కని వేదిక...! మా ఈ శతఘ్నిన్యూస్ జనసేనతో నా ప్రయాణం...!**

**జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు మరియు జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి జనసేనతో ప్రయాణం ప్రారంభించి, అనునిత్యం జనసేన అధినేత ఆశయాలను మరియు జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజలలోకి తీసుకెళ్తూ పార్టీ అభివృద్ధికోసం అహర్నిశలు కృషి చేస్తూ... జనసైనికులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా వారికి అండగా నిలబడుతూ... జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రిని చేయాలనే ధ్యేయంతో ముందుకు సాగుతన్న "జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్" మరియు "మంగళగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి" "శ్రీ చిల్లపల్లి శ్రీనివాసరావు" గారితో ఈ నాటి మన "జనసేనతో నా ప్రయాణం". జనసేనతో నా ప్రయాణం అనే శీర్షిక ద్వారా జనసేనతో ఆయన ప్రయాణం ఎప్పుడు మొదలయింది, ఎలా మొదలయింది అనే విషయాలు ఆయన మాటల్లోనే తెలుసుకుందాం..**

**శతఘ్నిన్యూస్:** నమస్కారం శ్రీనివాసరావు గారు..! పాఠకులకు మీ గురించి, మీ కుటుంబ నేపధ్యం గురించి చెప్పండి?
**చిల్లపల్లి శ్రీనివాసరావు:** నా పేరు చిల్లపల్లి శ్రీనివాసరావు, నేను మంగళగిరిలో నివసిస్తున్నాను, చేనేత కుటుంబం నుంచి వచ్చాను. భారతదేశంలో నలుమూలల నుంచి చేనేత వస్త్రాలు తీసుకువచ్చి వ్యాపారం చేస్తాను.




**శతఘ్నిన్యూస్:** అసలు మీరు రాజకీయాలలోకి రావడానికి గల కారణాలు..? రాజకీయాలలో మీకు స్ఫూర్తి ఎవరు?
**చిల్లపల్లి శ్రీనివాసరావు:** నాకు రాజకీయాల్లో స్ఫూర్తి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారే, జనసేనపార్టీ విలువలతో కూడినది, పవన్ కళ్యాణ్ గారు నిత్యం ప్రజల కోసం పరితపించే వ్యక్తి. ఇవి కాకుండా సినిమా ఇండస్ట్రీలో అత్యున్నత స్థాయిలో ఉండి కూడా రాజకీయాల వైపు వచ్చారంటే ఆయనకు ఉన్న నిబద్ధత, అలాగే నిజాయితీకి నిలువెల్లా నిదర్శనం. ఇవి అన్ని చూసి జనసేనపార్టీతో ప్రయాణం చేస్తున్నాను.

**శతఘ్నిన్యూస్:** జనసేనతో మీ ప్రయాణం ఎలా ప్రారంభమయ్యింది?
**చిల్లపల్లి శ్రీనివాసరావు:** 2016 పవన్ కళ్యాణ్ గారితో చేనేత సత్యాగ్రహం అనే కార్యక్రమం పెట్టి రాష్ట్ర స్థాయిలో ఉన్న చేనేత కళాకారులు, వారి సమస్యలు గురించి వివరించడం జరిగింది. అప్పటి నుంచి పవన్ కళ్యాణ్ గారితో ప్రయాణం మొదలైంది.



**శతఘ్నిన్యూస్:** మంగళగిరి నియోజకవర్గంలో జనసేనకు ప్రజలలో స్పందన ఎలా ఉంది?
**చిల్లపల్లి శ్రీనివాసరావు:** మంగళగిరి నియోజకవర్గంలో జనసేనకు ప్రజలలో అనూహ్యమైన స్పందన ఉంది. జనసేన పార్టీ తలపెట్టిన అనేక కార్యక్రమాలు, అలాగే ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు చూపేందుకు నిరసనగా తమంతట తాము ముందుకొచ్చి జనసేనపార్టీ చేసే కార్యక్రమాలను ఆదరించి జనసేనతో అడుగులు వేస్తున్నారు. రాజకీయం ఒకరి కుటుంబ హస్తాల్లో ఉండి ఉన్నా కూడా ఎవరూ ముందుకు వచ్చి అవినీతిని ప్రశ్నించని సమయంలో జనసేనపార్టీ నుంచి జనసైనికులు, వీరమహిళలను చూసి ప్రజలు కూడా బయటికి వచ్చి ప్రభుత్వం చేసే తప్పుల్ని ప్రశ్నిస్తున్నారు.

**శతఘ్నిన్యూస్:** పార్టీని ప్రజలలోకి బలంగా తీసుకెళ్ళేందుకు జనసేన తరపున మీరు చేస్తున్న సేవాకార్యక్రమాలను తెలియచేయగలరు?
**చిల్లపల్లి శ్రీనివాసరావు:** కష్టాలలో ఉన్న ప్రజలకి కన్నీళ్లు తుడిచే పార్టీ జనసేనపార్టీ. అలాగే మంగళగిరి నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమలు చేస్తున్నాను, నిత్యం కార్యకర్తలకి, ప్రజలకి అందుబాటులో ఉంటున్నాను.


**శతఘ్నిన్యూస్:** మంగళగిరి నియోజకవర్గంలో జనసేనను బలోపేతం చేయడనికి ఏ విధంగా ప్రయత్నిస్తున్నారు? జనసేనలోకి ఇతర నాయకులను ఆహ్వానించే ప్రయత్నాలు ఏమైనా చేస్తున్నారా?
**చిల్లపల్లి శ్రీనివాసరావు:** మంగళగిరి నియోజకవర్గంలో ప్రతి మండలం, గ్రామ కమిటీలు ఏర్పాటు చేశాము, అలాగే సోషల్ మీడియా కమిటీలు, చేనేత కమిటీలు మరియు ఇతర కమిటీలు కూడా ఏర్పాటు చేశాం. త్వరలో బూత్ కమిటీలు కూడా ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నాం. దాదాపుగా 200 మందికి పైగా కమిటీల్లో తీసుకోవడం జరిగింది. 2000 మంది క్రియాశీలక సభ్యులు ఉన్నారు.

కొనసాగింపు తదుపరి పేజీలో...

SRI TV


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



ఆదివారం, 05 మార్చి 2023

అలాగే మంగళగిరి నియోజకవర్గం నుంచి చాలామందిని జనసేన పార్టీలోకి ఆహ్వానిస్తున్నాం త్వరలో జనసేనాని సమక్షంలో పార్టీలో చేరతారు.

**శతఘ్నిన్యూస్:** జనసేనాని తలపెట్టినటువంటి కౌలు రైతు భరోసా యాత్ర గురించి మీ అభిప్రాయం చెప్పండి?

**చిల్లపల్లి శ్రీనివాసరావు:** ఇతర పార్టీలు ఏవైనా సరే రాజకీయ లబ్ది కోసం కార్యక్రమాలు చేస్తారు. అధికారంలో ఉన్నా లేకున్నా, ప్రజల కోసం నిలబడే వ్యక్తి పవన్ కళ్యాణ్ గారు. కౌలు రైతు భరోసా యాత్ర, ఆ యాత్ర గురించి చెప్పాలంటే ఒక మహోన్నతమైనటువంటి కార్యక్రమం. ప్రకృతి వైపరీత్యాలకు, అలాగే పంట నష్టం కారణాలకు తలవంచి ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలను ఆదుకునే ఒక మంచి కార్యక్రమం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో ఎవ్వరి ఊహకందని కార్యక్రమం. అంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా ఆత్మహత్య చేసుకున్న 3000 మంది కౌలు రైతు కుటుంబాలకు, ప్రతి కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున 30 కోట్లతో  తాను సంపాదించిన కష్టార్జితాన్ని ఇస్తున్నాడు. అలాంటి పవన్ కళ్యాణ్ గారి వెంట నేను ఉండటం నాకు ఎంతో గర్వకారణం ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే రైతుల మరణాలు జరగకుండా నూటికి 99శాతం నిర్మూలిస్తాడు. ఈ కార్యక్రమాన్ని కులం, మతం, ప్రాంతం అనే  బేధం లేకుండా ముందుకు తీసుకువెళ్తున్నారు.




**శతఘ్నిన్యూస్:** దేశంలోనే ఏ పార్టీ కూడా చేయనటువంటి క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమంపై మీ అభిప్రాయం?

**చిల్లపల్లి శ్రీనివాసరావు:** ఏ రాజకీయ పార్టీలు అయినా తమ కార్యకర్తలను జెండాలు మోసుకోవడానికి వాడుకుంది తప్ప, తమ కార్యకర్తల బాధలేంటి అని కానీ, కుటుంబ పరిస్థితులు ఏంటి అని ఏ నాయకులు పట్టించుకోలేదు. జనసేనపార్టీ వెనకాల నిస్వార్ధంగా తిరిగే కార్యకర్తలు, పార్టీ నుంచి ఏమి ఆశించకుండా తమ స్తోమత డబ్బులతో పార్టీ కార్యక్రమాలకు ఖర్చు పెట్టి, ప్రజా సమస్యలపై పోరాడుతూ ఉన్న కార్యకర్తలకు ఏమి చేయగలను అని ఆలోచించి ఒక గొప్ప కార్యక్రమన్ని ముందుకు తీసుకొచ్చారు. అదే క్రియాశీల సభ్యత్వ కార్యక్రమం కుటుంబంలోని వ్యక్తిని కోల్పోతే ఆ కుటుంబం పరిస్తితి ఏంటి అని ఒకరు కూడా ఆలోచించరు. అలాంటి సమయంలో ఆ కుటుంబానికి ఆర్థికంగా 5లక్షలు సహాయం చేసి ఆ ఇంటికి పెద్ద కొడుకులా అండగా ఉంటున్న వ్యక్తి పవన్ కళ్యాణ్ గారు. అలాగే కార్యకర్తలు ప్రమాదం వల్ల గాయాలపాలయితే 50,000 రూపాయల వరకు వారి వైద్య ఖర్చులకు అందిస్తున్నారు. క్రియాశీల కార్యకర్తల కుటుంబాలకు ఒక భరోసా ఇవ్వడం అనేది ఒక్క జనసేనపార్టీకే సొంతం.

**శతఘ్నిన్యూస్:** జనవాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంతవరకు మేలు జరుగుతుందని అభిప్రాయపడుతున్నారు?

**చిల్లపల్లి శ్రీనివాసరావు:**ప్రజలకి ఏమికావాలి అని తెలుసుకోవాలి అంతే కాని వైస్సార్సీపీ ఇచ్చినవే తీసుకోవాలి అనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. అలాంటి సమయంలో ఒక జనసేన పార్టీ జనవాణి కార్యక్రమాన్ని తీసుకువచ్చింది. స్వయంగా పవన్ కళ్యాణ్ గారే జనవాణి వేదిక మీద ఉండి బడుగు బలహీన వర్గాలు, దివ్యాంగులు, దేశ సరిహద్దుల్లో పని చేసే సైనికుల దగ్గర నుండి అనేక సమస్యలు  జనసేనపార్టీ దృష్టికి తీసుకువస్తున్నారు. ఎంతసేపు వైఎస్సార్సీపి ప్రభుత్వంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారు. అందరికీ పథకాలు అందుతున్నాయి అని చెప్తున్నారు. అది అబద్ధం అని తెలియజేసే ప్రక్రియ జనవాణి కార్యక్రమం. అలాగే పవన్ కళ్యాణ్ గారి దగ్గరికి వచ్చి ప్రజలు స్వచ్ఛందంగా సమస్యలు చెప్పుకుంటూ, జనసేనపార్టీ, జనసైనికులు ఏమైనా జరిగినా అండగా ఉంటారు అని ప్రజలు నమ్ముతున్నారు. వాటి పరిష్కార దిశగా ఆయా సంబంధించిన శాఖలకు అర్జీలు పంపించి నిద్రపోతున్న వ్యవస్థలను తట్టి లేపి ఈ పని ఎందుకు చేయలేదు అని ప్రశ్నించేతత్వం.




**శతఘ్నిన్యూస్:** మీ భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉండబోతుంది?

**చిల్లపల్లి శ్రీనివాసరావు:** మంగళగిరి నియోజకవర్గంలో గత 8 సంవత్సరాల కాలం నుండి ప్రజల కోసం పనిచేస్తున్నాను, జనసేనతో సుదీర్ఘకాలం ప్రయాణం చేస్తానని నమ్మకం నాకుంది. మంగళగిరి నియోజకవర్గంలో జనసేన పార్టీని గెలిపించుకునే దిశగా ముందుకు వెళ్తున్నాము.

**శతఘ్నిన్యూస్:** పవన్ కళ్యాణ్ గారి వారాహి యాత్ర ప్రారంభం కాబోతుంది దాని ప్రభావం ఎలా ఉండబోతోందని మీ అభిప్రాయం?

**చిల్లపల్లి శ్రీనివాసరావు:** ప్రజల్లో ధైర్యాన్ని నింపడానికి వస్తున్నాడు, వారాహి వాహనం బయటకు వచ్చిన తర్వాత అధికార పార్టీకి గుండెల్లో రైళ్లు పరిగెట్టిస్తున్న పవన్ కళ్యాణ్ ని, వారాహిని ఆపడం ఎవరి వల్ల కాదు. ప్రజలకోసం ప్రజల దగ్గరికి వస్తున్నాడు. ఖచ్చితంగా రానున్న రోజుల్లో ఈ యాత్ర ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నారు. అధికారమే లక్ష్యంగా ముందుకు వెళ్తాము.



**శతఘ్నిన్యూస్::** జనసేనకు మీడియా సపోర్ట్ లేదు? మీడియా సపోర్ట్ లేకపోయినా మీరు గ్రామస్థాయి వరకు వెళ్ళగలుగుతున్నారా?

**చిల్లపల్లి శ్రీనివాసరావు:** ఇప్పుడున్న ఎలక్ట్రానిక్ మీడియా కానీ, ప్రింట్ మీడియా గాని వాళ్ళ ఉనికిని, అలాగే చేస్తే తప్పులని కప్పి పుచ్చుకుంటున్నారు. జనసేనపార్టీ ప్రజల్లోకి వెళ్ళటానికి ఒక్క సోషల్ మీడియాలో మాత్రమే బలంగా వినిపిస్తున్నాయి, అలాగే గ్రౌండ్ లెవెల్ లో వెళ్ళాలి, సోషల్ మీడియాలో ప్రతి అంశాన్ని ప్రజల ముందుకు తీసుకువెళ్తున్నాము, ప్రతి కార్యక్రమన్ని గ్రామస్థాయిలో చేరువవడానికి సోషల్ మీడియా ఎంతగానో ఉపయోగపడుతుంది.


కొనసాగింపు తదుపరి పేజీలో...

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 05 మార్చి 2023









**శతఘ్నిన్యూస్:** పార్టీని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అధినేత తలపెట్టిన "నా సేవ కోసం నా వంతు" ను కార్యక్రమన్ని ఏ విధంగా ముందుకు తీసుకువెళ్తున్నారు?

**చిల్లపల్లి శ్రీనివాసరావు:** మంగళగిరి నియోజకవర్గంలో "నా సేన కోసం నా వంతు" మరియు "కౌలు రైతు భరోసా యాత్ర" కార్యక్రమం కోసం 20 నుంచి 25 లక్షల దాకా ఇచ్చాము. చాలా మంది స్వచ్ఛందంగా ఫోన్ పే, గూగుల్ పే ద్వారా సహాయం చేసారు.

**శతఘ్నిన్యూస్:** జనసేన పార్టీ తరుపున చేనేతకార్మికుల కోసం ఏమైనా కార్యక్రమలు చేస్తున్నారా ?

**చిల్లపల్లి శ్రీనివాసరావు:** చేనేత కార్మికులని గుర్తించింది పవన్ కళ్యాణ్ గారే మీరు కార్మికులు కాదు, కళాకారులు అని చెప్పారు. రాజకీయ పార్టీలు చేనేతకి ఎలక్షన్ అప్పుడు అది చేస్తాం ఇది చేస్తాం అని చెప్పి ఓట్లు వేయించుకొని వెళ్ళిపోతారు. అలాంటి సమయంలో పవన్ కళ్యాణ్ గారు చేనేత వికాస విభాగం అని జనసేన పార్టీ ద్వారా ముందుకు తీసుకువచ్చారు. చేనేత వికాస విభాగం చైర్మన్ గా నన్ను ఉంచారు. చేనేత కళాకారులు సమాజంలో గర్వముగా జీవించాలి అనే స్థాయికి మనం తీసుకువెళ్లాలి. అలాగే జిల్లా వారీగా చేనేత కమిటీలు ఏర్పాటు చేస్తున్నాము.




**శతఘ్నిన్యూస్:** పల్లె పల్లెకి చిల్లపల్లి అనే కార్యక్రమం ఎలా సాగుతుంది ?

**చిల్లపల్లి శ్రీనివాసరావు:** "పల్లె పల్లెకి జనసేనతో చిల్లపల్లి" అనే కార్యక్రమం పవన్ కళ్యాణ్ గారిని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిని చేసుకోవడం కోసం నియోజకవర్గంలో పల్లె పల్లె కి వెళ్తున్నాము. ప్రజలనుంచి మంచి స్పందన లభిస్తుంది, యువత, మహిళలు, అన్ని వర్గాల నుంచి కూడా ఈ కార్యక్రమం ముందుకు వెళ్తుంది. జనసేన పార్టీ చేసే ప్రతి కార్యక్రమం ప్రజల్లోకి బలంగా ముందుకు తీసుకువెళ్తున్నాము. భవిష్యత్ లో మరెన్నో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమలు చేస్తాము.



**శతఘ్నిన్యూస్:** 2024 లో జనసేన మరియు టీడీపి పొత్తులో ఉంటే మంగళగిరి సీటు మీకు వస్తుందా ?

**చిల్లపల్లి శ్రీనివాసరావు:** పొత్తు అనేది పవన్ కళ్యాణ్ గారి నిర్ణయం, వారు ఏది చేసినా ప్రజల బాగు కోసం, వారి నిర్ణయాన్ని మేము గౌరవిస్తాము. వారు ముఖ్యమంత్రి అవడమే మాకు కావాలి, దాని కోసం నేను ఎలాంటి త్యాగం చేయడానికైనా రెడీ.

**శతఘ్నిన్యూస్:**2024 లో ప్రజల తీర్పు ఎలా ఉండబోతోంది?

**చిల్లపల్లి శ్రీనివాసరావు:** ఖచ్చితంగా ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. 2024లో జనసేనపార్టీ గెలుపే లక్ష్యంతో పని పనిచేస్తుంది. జనసేన నాయకులు, కార్యకర్తలు, అందరు సమిష్టిగా పనిచేయాలి. ఆలాగే ప్రజల్లోకి బలంగా పార్టీని తీసుకువెళ్లాలి. కళ్యాణ్ గారు ఎంత కష్టపడుతున్నారో అంతకు మించి జనసైనికులు, వీరమహిళలు పనిచేయాలి. 2014, 2019 లలో ఇరుపార్టీలకు అవకాశం ఇచ్చారు, కానీ ఏ పార్టీ కూడా ప్రజల శ్రేయస్సు, వారి భవిష్యత్ కోసం పనిచేయలేదు. అన్ని వర్గాలవారికి న్యాయం జరగాలంటే జనసేన పార్టీతోనే సాధ్యం అని ప్రజలు నమ్ముతున్నారు.



**శతఘ్నిన్యూస్:** శతఘ్నిన్యూస్ గురించి మీ అభిప్రాయం చెప్పండి?

**చిల్లపల్లి శ్రీనివాసరావు:** ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా ఏ సపోర్ట్ లేనటువంటి పార్టీ, కొంతమంది వారి భుజాన వేసుకొని మోస్తున్న పేపర్ శతఘ్ని న్యూస్ ఇప్పుడున్న టెక్నాలజీని ఉపయోగించుకొని ఈ-పేపర్ ని పట్టణాలలో, గ్రామాల్లో ప్రతి యువతకి అందిస్తుంది అంటే గొప్ప ధైర్యసాహసలు అనే చెప్పాలి. గ్రౌండ్ లెవెల్ లో జరుగుతున్న ప్రతి అంశాన్ని రాష్ట్ర స్థాయిలో జనసేన శ్రేణులకి చూపిస్తుంది అంటే పార్టీ పట్ల, పవన్ కళ్యాణ్ గారి పట్ల ఎంత నిబద్ధత కలిగి ఉంది. ఖచ్చితంగా నా తరుపున, జనసేనపార్టీ తరపున శతఘ్ని న్యూస్ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.




**శతఘ్నిన్యూస్:** పాఠకులకు మరియు ప్రజలకు మీరిచ్చే సందేశం ?

**చిల్లపల్లి శ్రీనివాసరావు:** 2024లో వైఎస్సార్సీపి అధికారంలోకి రాదు. ఆంధ్రరాష్ట్ర పరిస్థితులు దుర్భరమైన స్థితికి తీసుకువచ్చింది ఈ ప్రభుత్వం. అలాగే ప్రతిఒక్కరు కళ్యాణ్ గారి దగ్గర ఫోటోల కోసం, వీడియోల కోసం కాకుండా పార్టీ కోసం మరింత పని చేసి గ్రౌండ్ లెవెల్ లో వెళ్లాలని కోరుకుంటున్నాను. ఖచ్చితంగా ప్రజలు జనసేన పార్టీకి ఒక్క అవకాశం ఇద్దామని ప్రజలు ఎదురు చూస్తున్నారు.



**శతఘ్నిన్యూస్ అడగగానే మీ విలువైన సమయాన్ని మాకు కేటాయించి మేము అడిగిన ప్రశ్నలకు ఎంతో ఓపికగా సమాధానం చెప్పిన మీకు శతఘ్నిన్యూస్ టీం తరపున ధన్యవాదములు చిల్లపల్లి శ్రీనివాసరావు గారు. మరొకరితో జనసేనతో నా ప్రయాణంలో మళ్ళీ కలుద్దాం.**